క్లుప్తంగా

అయ్యప్పస్వామి ఆలయానికి రూ.50 వేలు విరాళం



విరాళం అందజేస్తున్న సత్యనారాయణరెడ్డి

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని అయ్యప్ప దేవాలయానికి బుధవారం మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి రూ.50.116 విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో గురుస్వాములు చిన్నపల్లి శ్రీను, దొంతిరెడ్డి రాంరెడ్డి, దొంతిరెడ్డి వెంకటరమణరెడ్డి, పేరబోయిన వీరయ్య, రాంరెడ్డి, సుంకరి క్రాంతికుమార్, సురేష్, కిశోర్ తదితరులు ఉన్నారు.

వృద్ధులు, విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు



వైద్య శిబిరంలో డాక్టర్లు

చిలుకూరు : మండలంలోని రామాపురంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సూర్యాపేట జిల్లా డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వృద్ధులకు డాక్టర్లు ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు బ్రెష్‌లు, పేస్ట్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ల మహేష్, ఉపాధ్యక్షుడు డాక్టర్ భార్గవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అరుణ్, కోషాధికారి డాక్టర్ దినేష్, డాక్టర్లు రవి, గోపి, మాజీ వైస్ ఎంపీపీ జనపనేని కృష్ణారావు, వేమూరి సురేష్, వేమూరి నాగేశ్వరరావు, బ్రహ్మయ్య, హెచ్ఎం ఎస్‌జీ శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

సైదిరెడ్డికి నాయకుల నివాళి



సైదిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సాముల రాంరెడ్డి, తదితరులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపల సింగారం గ్రామానికి చెందిన సాముల జైపాల్ రెడ్డి ఫౌండేషన్ అధినేత సాముల జైపాల్‌రెడ్డి (ఎన్ఆర్ఐ) తండ్రి సైదిరెడ్డి ఇటీవల మృతి చెందారు. బుధవారం గ్రామంలో సైదిరెడ్డి సంతాప సభ నిర్వహించారు. టీటీడీ బోర్డు మాజీ మెంబర్ సాముల రాంరెడ్డితో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొని సైదిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పీసీసీ అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్‌రెడ్డి, పీసీసీ కార్యవర్గ సభ్యుడు ఈడ్పుగంటి సుబ్బారావు, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, మన్సూర్ అలీ, జక్కుల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

చిలుకూరు : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 29, 30, డిసెంబర్ ఒకటవ తేదీల్లో నిర్వహించబోయే సీపీఎం జిల్లా తృతీయ మహాసభలలో పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. బుధవారం చిలుకూరు మండలంలోని కొండాపురం గ్రామంలో మహాసభల పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకుడు వేనేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి నాగాటి చిన రాములు, పార్టీ నాయకులు కిరణ్, యాదాల వీరస్వామి, బాషం వీర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చిర్ర సైదులు మృతి పార్టీకి తీరని లోటు

మునగాల : మండలంలోని తాడువాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిర్రా సైదులు (55) మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి అన్నారు. తాడువాయి శివారులోని ఐకేపీ కేంద్రంలో మంగళవారం ధాన్యం ఆరబోసే క్రమంలో ట్రాక్టర్‌కు విద్యుత్ షాక్ వచ్చి సైదులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. బుధవారం గ్రామంలో అతని అంత్యక్రియలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు సైదులు మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య, జిల్లా కార్యదర్శి ఎలక నరేందర్‌రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, ఉప్పుల జానకిరెడ్డి, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లేపల్లి శ్రీనివాస్, గోపి, బీఆర్ఎస్ నాయకులు లక్యా, జిల్లేపల్లి ప్రసాద్, సీపీఎం నాయకులు పుల్లయ్య, వెంకన్న, శ్రీనివాస్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు నిలయంగా గ్రంథాలయం

- కనీస సౌకర్యాలు కరువు
- ప్రహరీ లేక మందుబాబులకు అడ్డాగా మారిన ఆవరణ
- రోజురోజుకు తగ్గుతున్న పాఠకులు
- అధికారులు దృష్టి సారించాలని వేడుకోలు



నడిగూడెంలోని గ్రంథాలయం



మౌలిక వసతులు లేని రీడింగ్ హాల్

నడిగూడెం : మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయం సమస్యలకు నిలయంగా మారింది. గతంలో పాఠకులతో కళకళలాడే ఈ గ్రంథాలయం నేడు పాఠకులు లేక వెలవెలబోతోంది. గ్రంథాలయానికి నడిగూడెంతో పాటు బృందావనపురం, వేణుగోపాలపురం, చాకిరాల, మునగాల మండలం జగన్నాథపురం, కృష్ణానగర్ గ్రామాలకు చెందిన పాఠకులు నిత్యం వస్తుంటారు. గ్రంథాలయానికి పక్కా భవనం ఉన్నప్పటికీ కనీసం వసతులు లేకపోవడంతో వచ్చే కొద్దిపాటి పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రంథాలయంలో పాఠకులు కూర్చునేందుకు కుర్చీలు, రీడింగ్ హాల్‌లో ఫ్యాన్లు, గ్రంథాలయం చుట్టూ ప్రహరీ, మరుగుదొడ్డి తదితర సౌకర్యాలు లేవు. అంతేకాకుండా గ్రంథాలయం ఆవరణ అసాంఘిక కార్యకలాపాలకు, మందుబాబులకు అడ్డాగా మారింది. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారానికి నోచుకోలేదు. దీంతో పలువురు పాఠకులు గ్రంథాలయానికి రావాలంటే ఆసక్తి చూపడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రంథాలయంలో సమస్యలను పరిష్కరించాలని పాఠకులు కోరుతున్నారు.

వసతులు లేక ఇబ్బందిగా ఉంది



గ్రంథాలయానికి గతంలో అనేక మంది పాఠకులు నిత్యం వచ్చేవారు. కానీ కనీస వసతులు లేక ప్రస్తుతం ఇబ్బందికరంగా ఉంది. రీడింగ్ హాల్‌లో ఫ్యాన్లు, గ్రంథాలయానికి చుట్టూ ప్రహరీ, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు లేవు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

– ఎస్‌కె.మౌలానా, పాఠకుడు, నడిగూడెం

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

సోషల్ మీడియా ప్రభావంతో గ్రంథాలయానికి ఆదరణ తగ్గుతోంది. ప్రస్తుతం ప్రతి రోజు 50 మందికి పైగా పాఠకులు వస్తున్నారు. గ్రంథాలయంలో సమస్యలపై ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లాం. గ్రంథాలయంలో అన్ని రకాల పోటీ పరీక్షలకు పుస్తకాలు ఉన్నాయి. పాఠకులు, అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి.

– యడవల్లి సర్వయ్య, గ్రంథాలయ అధికారి

ధాన్యం కొనాలని రైతుల నిరసన



రైతుల నిరసనతో రోడ్డుపై బారులుదీరిన ధాన్యం ట్రాక్టర్లు

హుజూర్‌నగర్ : ఎన్ని మిల్లులు తిరిగినా మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయడం లేదన్న ఆగ్రహంతో బుధవారం హుజూర్‌నగర్‌లో రైతు చిన్నగాని సైదులు మిర్యాలగూడ రోడ్డుకు అడ్డంగా ధాన్యం లోడుతో ఉన్న ట్రాక్టర్ పెట్టి నిరసన వ్యక్తం చేశారు. దీంతో అక్కడే ఉన్న పలువురు రైతులు అతనికి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. హుజూర్‌నగర్‌లోని పలు రైస్ మిల్లులకు నిన్న రాత్రి నుంచి తిరిగినా సాంబ మసూరి వడ్లు కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చెశారు. విసిగిపోయి గత్యంతరం లేక రోడ్డుకు ట్రాక్టర్ అడ్డుగా పెట్టి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. సాంబ మసూరి ధాన్యాన్ని కూడా మిల్లర్లు కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, రోడ్డు మీద ధాన్యం ట్రాక్టర్లు నిలపడంతో కొంత ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఎస్ ముత్తయ్య సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. మిల్లర్లతో ధాన్యం కొనుగోలు చేపిస్తామని వారికి హామీ ఇచ్చి నచ్చ చెప్పడంతో రైతులు నిరసన విరమించారు. వెంటనే ధాన్యం లోడ్ ట్రాక్టర్లను మిల్లుల వద్దకు తీసుకువెళ్లారు.

కాళోజీకి ఘన నివాళి



కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ధనుంజయనాయుడు, తదితరులు

నేరేడుచర్ల : తన గళాన్ని, కలాన్ని, తన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేసిన మహనేత కాళోజీ నారాయణరావు అని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు అన్నారు. బుధవారం నేరేడుచర్లలో కాళోజీ నారాయణరావు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీల ఐక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు నవీన్‌కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, నాయకులు వెంకట్, భరత్, నాగయ్య, రాజు, సందీప్, సైదులు, రజాక్, జయంత్, చక్రవర్తి, కృష్ణ, రాహుల్, నిఖిల్ ఉన్నారు.

చికిత్సతో క్షయ వ్యాధి నయం

నడిగూడెం : క్షయ వ్యాధి చికిత్సతో పూర్తిగా నయం అవుతుందని టీబీ నోడల్ పర్సన్ కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం మండలంలోని కరివిరాలలో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్షయ వ్యాధి సోకితే భయపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు వాడితే పూర్తిగా తగ్గుతుందన్నారు. అనంతరం పలువురికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ మహేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ మహేష్, ఏఎన్ఎం గీత, ఆశా కార్యకర్తలు రమణకుమారి, శుక్లావతి, ఉమ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : రైతులు వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ పొందాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండీ నిజాముద్దీన్ కోరారు. బుధవారం మండలంలోని లింగగిరిలో పీఏసీఎస్ చైర్మన్ కట్టా గోపాలరావుతో కలిసి ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కాంటా వేసిన రెండు మూడు రోజుల్లోనే ప్రభుత్వం రైతులకు పైకం చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. మిల్లర్లు ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన ఎంఎస్‌పీ ప్రకారం కొనుగోలు చేయాలన్నారు. ప్రతి పక్షాలు రోడ్లపై ట్రాక్టర్లను అడ్డు పెట్టి రాద్ధాంతం చేస్తూ రాజకీయం లబ్ధి కోసం ప్రయత్నం చేస్తున్నాయన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చలమల రాఘవయ్య, గడ్డం రాజు, చనగాని సైదులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన పూజలు చేస్తున్న శాశ్వత ధర్మకర్త రాంచంద్రరావు, తదితరులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని శ్రీకోదండ రామాలయం ఆవరణలో సుమారు రూ.40 లక్షలతో చేపడుతున్న కల్యాణ మండపం నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వేదపండితులు శ్రీనివాసాచార్యులు శంకుస్థాపనకు ప్రత్యేక పూజలు చేశారు. కాగా, ఆలయ నిర్మాణానికి నేరేడుచర్లకు చెందిన రాచకొండ రామచంద్రరావు కుటుంబ సభ్యులు 18 గుంటల స్థలం ఇవ్వగా, కల్యాణ మండపం నిర్మాణానికి బిల్డర్ మిర్యాల ప్రసాద్– శోభ దంపతులు రూ.20 లక్షలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, కమిటీ సభ్యులు రాచకొండ నాగమాధవరావు, ఉప్పల కృపాకర్, పులిజాల వెంకటరమణరావు, గోపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సుధాకర్, రమేష్, దొంతిరెడ్డి, వెంకటరమణరెడ్డి, సుబ్బారావు, వెంకన్న, చిన వెంకట్‌రెడ్డి, ఎస్ఐ రవీందర్, నాగండ్ల శ్రీధర్, వేమూరి నాగవేణినారాయణ, యామినీ వీరయ్య, అయ్యప్ప ఆలయం ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

'భగీరథ' లీకేజీలతో నీటి వృథా



చిలుకూరు బస్టాండ్ సెంటర్‌లో మిషన్ భగీరథ పైపులైన్ లీకై వృథాగా పోతున్న తాగునీరు

చిలుకూరు : మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో కోదాడ– జడ్చర్ల జాతీయ రహదారి వెంట మిషన్ భగీరథ పైపులైన్ పలు చోట్ల లీకేజీ అయింది. దీంతో తాగు నీరు వృథాగా పోతోంది. గత కొన్ని నెలలుగా పైపులైన్ లీకేజీ కారణంగా నీరు వృథాగా పోతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. పైపులైన్ లీకేజీతో నీరు తాగు నీరు కలుషితం అవుతోందని, అధికారులు స్పందించి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రజల పక్షాన సీపీఎం పోరాటాలు



సీపీఎం జిల్లా మహాసభ కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఎం ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తుందని సీపీఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని అమరవీరుల స్మారక కార్యాలయంలో సీపీఎం జిల్లా మహాసభ కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కానీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన రైతు భరోసా, రైతు రుణమాఫీ, పెన్షన్ పెంపు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనపడంలేదని విమర్శించారు. సూర్యాపేటలో జరగనున్న సీపీఎం 3వ జిల్లా మహాసభలనుజయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దుర్గి బ్రహ్మం, ఆర్.మురళి, వీరమల్లు, శీలం శ్రీను, యల్క సోమయ్య, సాంబయ్య, లక్ష్మి, లింగమ్మ పర్వతాలు, వీరయ్య, వీరస్వామి, వెంకటి, వేణు, వీరబాబు, తిరపయ్య, వెంకన్న గోవిందు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

మఠంపల్లి : మండలంలోని చెన్నాయిపాలెంలో తేజావత్ హామూనాయక్‌కు చెందిన గేదె బుధవారం సాయంత్రం విద్యుదాఘాతంతో మృతి చెందింది. బాధితుడి వివరాల ప్రకారం.. మేత కోసం వెళ్లిన గేదె స్థానికంగా గల సంజీవ్‌నాయక్ పొలంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద తీగకు తగలడంతో విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందింది. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

18న పంబ ఆరట్టు ఉత్సవం



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఆలయ చైర్మన్, అయ్యప్ప మాలధారులు

గరిడేపల్లి : మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో ఈనెల 18న పంబ ఆరట్టు మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ఎడవెల్లి వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆలయంలో అయ్యప్ప మాలధారులతో ఉత్సవ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయ్యప్ప మాలధారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొందిన చిత్తలూరి అనసూర్యమ్మకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.60వేల సీఎం సహాయ నిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ చాంద్‌మీయా బుధవారం అందజేశారు. నాయకులు పాల్గొన్నారు.

సర్వే సజావుగా సాగేలా చూడాలి

మఠంపల్లి : సమగ్ర కుటుంబ సర్వే సజావుగా సాగేలా చూడాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. బుధవారం రఘునాథపాలెంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్ల సంఖ్య తక్కువగా ఉండటం, ఒక్కొక్క ఇంటికి కనీసం 40 నిమిషాలు సమయం పడుతుండడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్యుమరేటర్ల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రన్‌మియా, సయ్యద్ మహబూబ్, జాన్‌బీ, ఫాతిమా, సాలమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

నడిగూడెం : మండలంలోని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు మొక్క రేష్మా, మొక్క సురేష్ సూర్యాపేటలో ఈ నెల 10న సదిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత పరీక్షల్లో ప్రతిభ చూపినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డ్రా ఉపేందర్ బుధవారం తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 2025–27 విద్యా సంవత్సరంలో సదిశ ఫౌండేషన్ ఇంటర్ విద్యను ఉచితంగా అందిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గరిడేపల్లి : మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సబ్‌స్టేషన్ పరిధిలోని గరిడేపల్లి, పొనుగోడు, వెంకట్రాంపురం, ఎల్బీనగర్, సుభాష్‌నగర్, అప్పన్నపేటలకు గురువారం ఉదయం 8గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ సక్రునాయక్, ఇన్‌చార్జ్ ఏఈ భూక్య వెంకటేశ్వర్లు తెలిపారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి

గరిడేపల్లి : కమ్యూనిస్టు పార్టీ స్థాపించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం గరిడేపల్లి మండలం మండలంలోని కోనాయిగూడెం గ్రామంలో జరిగిన గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ సీనియర్ నాయకుడు అంబటి వెంకట్‌రెడ్డి, మండల కార్యవర్గ సభ్యుడు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, గ్రామ కమిటీ సభ్యులు కేతిరెడ్డి సంజీవరెడ్డి, బందు రామయ్య, సైదిరెడ్డి, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి



హుస్సేన్‌బాద్‌లో అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

మోతె : రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. బుధవారం మోతె మండలంలోని ఉర్లుగొండ, హుస్సేన్‌బాద్, రాఘవాపురం, నామవరం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. మోతె కంకరమిల్లు నుంచి బీక్యతండా వరకు సీఆర్‌ఆర్ నిధులు రూ.1.50 కోట్లతో బీటీ రోడ్డు శంకుస్థాపన చేశారు. రాఘవాపురం నుంచి నామవరం వరకు సీఆర్‌ఆర్ నిధులు రూ.85 లక్షలతో బీటీ రోడ్డు, హుస్సేన్‌బాద్, ఉర్లుగొండ గ్రామాల్లో రూ.24 లక్షల వ్యయంతో అంగన్‌వాడీ భవన నిర్మాణాలు, నామవరం గ్రామంలో రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. కాగా, హుస్సేన్‌బాద్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరగా ఆమె సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముప్పాని ఆశాశ్రీకాంత్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పుల్లారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, నాయకులు మైనంపాటి గుర్వారెడ్డి, హుస్సేన్‌బాద్ గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మరబోయిన లింగయ్య, సామ చినవెంకటరెడ్డి, తహసీల్దార్ సంఘమిత్ర, ఎంపీడీఓ ఆంజనేయులు, పంచాయతీరాజ్ డీఈ హర్ష, అంగన్‌వాడీ టీచర్ హిరణ్మయి, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌రెడ్డికి ఎమ్మెల్యే పరామర్శ



కోదాడరూరల్ : వెంకటరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

కోదాడరూరల్ : కోదాడ పీఏసీఎస్ చైర్మన్, గుడిబండకు చెందిన ఒరుగంటి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి వెంకటరెడ్డి మంగళవారం మృతి చెందారు. బుధవారం ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి వారి నివాసానికి వెళ్లి వెంకటరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించి శ్రీనివాస్‌రెడ్డిని పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో టీపీసీసీ సభ్యుడు సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, అమరనాయిని వెంకటేశ్వరరావు, ఇర్ల నర్సింహారెడ్డి, తూమాటి నాగిరెడ్డి, ఎండీ రఫీ, కుక్కడపు నాగరాజు, శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

కనుల పండువగా విగ్రహాల ప్రతిష్ఠ



శ్రీనాగలింగేశ్వరస్వామి ఆలయం వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి, భక్తులు

మోతె : మండలంలోని ఉర్లుగొండ గ్రామంలో గల నాగుల బండ గుట్టపై నూతనంగా నిర్మించిన శ్రీనాగలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం స్వామివార్ల విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవం కనుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొండపల్లి గోపాల్‌రెడ్డి, సభ్యులు కొండపల్లి శేఖర్‌రెడ్డి, కొండపల్లి జితేందర్‌రెడ్డి, కొండపల్లి విజయేందర్‌రెడ్డి, కొండపల్లి రవీందర్‌రెడ్డి, కొండపల్లి అమరేందర్‌రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, టీపీసీసీ డెలికెట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముప్పాని ఆశాశ్రీకాంత్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, కాంగ్రెస్ మండల నాయకులు మైనంపాటి గుర్వారెడ్డి, గ్రామ పెద్దలు మామిడి వెంకటేశ్వర్లు, పులి ఈదయ్య, కట్ల రామనర్సు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- ఆర్డీఓ శ్రీనివాసులు



చింతలపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. బుధవారం చింతలపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం తేమ శాతం వచ్చేలా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలో చేస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించి ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం వెల్లటూరు వద్ద లిఫ్టును ఆయన పరిశీలించారు. అలాగే ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ కొత్త లిఫ్టు భూనిర్వాసిత రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త లిఫ్ట్ కింద భూమి కోల్పోతున్న రైతుల పేర్లలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాలని, సమగ్ర విచారణ చేసి వారికి న్యాయం చేస్తామని చెప్పారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ సురేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వేములూరి రంగాచారి, ఆర్ఐ వాసుదేవరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులపై దాడులను అరికట్టాలి



నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

కోదాడరూరల్ : న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కె మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో న్యాయవాదిపై దాడి చేయడాన్ని ఖండిస్తూ బుధవారం విధులు బహిష్కరించి స్థానిక కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయవాదులపై దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని, న్యాయవాదుల రక్షణకు సమగ్ర చట్టం రూపొందించి దానిని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు గట్ల నర్సింహారావు, సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, కోదూరు వెంకటేశ్వరరావు, హేమలత, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

దాతల సహకారం.. మాలధారులకు అన్నదానం

మునగాల : మండల కేంద్రం శివారులోని అయ్యప్ప ఆలయం ఆవరణలో గల అన్నదాన వితరణ కేంద్రంలో బుధవారం 225 మంది అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానానికి మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కొప్పుల నర్సింహారెడ్డి, పెనుగొండ రంగయ్య –అనసూర్యమ్మల జ్ఞాపకార్థం ఆయన కుమారుడు పీవీడీ దుర్గాప్రసాద్– రమాదేవి, అడిదెల వెంకటరెడ్డి –విజయలక్ష్మి, ఐతరాజు వెంకటనారాయణ –పుల్లమ్మ, పోతుగంటి సోమేశ్వరరావు –అండాలమ్మ దంపతులు సహకరించినట్లు ఆలయ చైర్మన్ తడకమళ్ల శ్రీను గురుస్వామి తెలిపారు. గురుస్వాములు పెంటకొట్టు సురేష్, కొమ్ము ఈదారావు, తంగెళ్ల సాంబశివరావు, నారగాని శివకృష్ణ, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం..

ముకుందాపురం గ్రామ శివారులోని ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో బుధవారం నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామానికి చెందిన బడేటి కళ్యాణ్ –యమున దంపతుల కుమార్తె తేజశ్రీ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులు, అనాథలు, మానసిక వికలాంగులకు అన్నదానం నిర్వహించారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్‌గౌడ్, దాతల కుటుంబ సభ్యులు బడేట్ మహేష్, రెడ్డిబోయిన నవీన్, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ జ్యోతి, సురగాని పరుశరామ్, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

మాలధారులకు..

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్ నగర్ రోడ్డులో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో బుధవారం మాలధారులకు బానోతు గోవిందరామ్‌సింగ్, పూర్ణారెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. 600 మంది మాలధారులు అన్నదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, రాకేష్‌రెడ్డి, సూర్యారెడ్డి, రాధాకృష్ణ, మాలధారులు ఉన్నారు.

ఇటు వరికోతలు.. అటు యాసంగి సాగు పనులు



చిలుకూరులో వరి పంట కోస్తున్న మిషన్



నారు మడిలో వరి మొలకలు చల్లుతున్న రైతులు

చిలుకూరు : మండలంలో ఓ వైపు వానాకాలం సీజన్‌కు సంబంధించిన వరి కోతలు జరుగుతుండగా మరోవైపు యాసంగి సీజన్ సాగు పనులు మొదలు పెట్టారు. డిసెంబర్‌లో వరి నాట్లు వేసేందుకు నారు మడులు సిద్ధం చేసుకుంటున్నారు. వరి విత్తనాలు నానాబెట్టి మొలకలు వచ్చినాక ట్రాక్టర్‌తో దున్ని సిద్ధం చేసిన మడిలో వరి మొలకలు చల్లుతున్నారు. కాగా, మండలంలో ఇప్పటికి 30 శాతం వరి కోతలు పూర్తి అయ్యాయి. వరి కోతలు పూర్తి అయ్యేందుకు మరో 20 రోజులు పట్టే అవకాశం ఉంది.